నేటి ఆంధ్రప్రగతి
APTEL 2023/16425
తెలుగు దినపత్రిక
సంచిక :01 సంపుటి : 81 ఆదివారం సెప్టెంబర్ 24- 2023 పేజీలు 4. వేల :4 /

# జగన్ మాస్టర్ ప్లాన్‌తో టీడీపీకి చెక్ పడినట్లేనా..?

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 23:

ఏపీలో ఎన్నికలకు ఇంకా ఎనిమిది నెలల సమయం ఉన్నప్పటికీ రాష్ట్రంలో ఇప్పటికే ఎన్నికల వేడిని తలపిస్తున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించాలని పక్కా ప్రణాళికలతో ముందుకు సాగు సాగిన తెలుగుదేశం పార్టీకి ఊహించిన విధంగా చంద్రబాబు స్కిల్ డెవలప్మెంట్ స్కాం బ్రేకులు వేసింది. స్కిల్ స్కామ్ లో చంద్రబాబు రిమాండ్ కు వెళ్ళకముందు చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలు, లోకేశ్ పాదయాత్రలు చేస్తూ పార్టీకి మంచి మైలేజ్ తీసుకొచ్చారు. మినీ మేనిఫెస్టో అని అందరికంటే ముందే హామీలను ప్రకటించి ఎన్నికల ప్రచారాన్ని ముందే స్టార్ట్ చేశారు. ఇక యమ స్పీడ్ మీద ఉన్న టీడీపీకి చంద్రబాబుపై స్కిల్ స్కామ్ ఆరోపణలు సడన్ బ్రేక్ వేశాయి.

కేవలం ఆరోపణలు మాత్రమే కాకుండా సీఐడీ రిమాండ్ కూడా విధంచడంతో టీడీపీ అధినేత జైల్లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఫలితంగా పర్యటనలు ఆగిపోయాయి లోకేశ్ పాదయాత్ర హెూల్డ్ లో పడింది.టీడీపీ ప్రణాళికలు, ప్లాన్స్ అన్నీ కూడా పటాపంచలు అయ్యాయి. వ్యూహాత్మకంగా టీడీపీ వ్యూహాలకు చెక్ పెట్టడంలో జగన్ సక్సస్ అయ్యారనే చెప్పాలి. ఇప్పుడు టీడీపీ స్థానాన్ని పూర్తిగా భర్తీ చేసేందుకు వైసీపీ ప్రచారానికి శ్రీకారం చుట్టబోతుందట. త్వరలేనే " పల్లెకు పోదాం అనే కార్యక్రమనికి జగన్ సిద్దమౌతున్నట్లు టాక్.అలాగే ఇక నియోజిక పర్యటనలు కూడా చేసేందుకు జగన్ పక్కా ప్రణాళికలు రెడీ చేసుకున్నారట. ఎక్కడ టీడీపీ ప్రస్తావనే లేకుండా మొత్తం ప్రజల నోట వైసీపీ మాటే వినిపించేలా ప్రచారాలు నిర్వహించాలా జగన్ ప్లాన్ చేశారట. కాగా " ఇంటింటికి మన ప్రభుత్వం ", మా తోడు నువ్వే జగన్ వంటి కార్యక్రమాలు ప్రజల్లో పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. దాంతో ఈసారి చేపట్టే ప్రతి కార్యక్రమం కూడా ప్రజల్లో పూర్తి మద్దతు లభించేలా రెడీ చేశారట అధినేత జగన్మోహన్ రెడ్డి. మరి ఎన్నికల్లో 175 సీట్లలో



గెలుపే లక్ష్యంగా ఉన్న వైసీపీ అధినేత..

ఎన్నికల ముందే టీడీపీని కట్టడి చేయడంలో కొంత సక్సస్ అయ్యారు. ఇప్పుడు తాజా పరిస్థితులను వైసీపీకి అనుకూలంగా మార్చుకొని తిరుగులేని విజయం సాధించాలని జగన్ ప్లాన్ చేశారు. మరి ఆయన వ్యూహాలు ఎంతవరకు ఫలిస్తాయో చూడాలి

# చంద్రబాబు అరెస్టు పై జగన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి.

ఆంధ్ర ప్రగతి హైదరాబాద్ సెప్టెంబర్ 23:

చంద్రబాబు అక్రమ అరెస్టు పై మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు తీవ్రంగాఖండించారు. ఎన్టీఆర్ ఘాట్ దగ్గర నివాళులర్పించి మోత్కుపల్లి మీడియాతో మాట్లాడుతూ ఏపీ సీఎం జగన్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు."రాజ్యం ఎల్లకాలం ఉండదని నియంత జగన్ గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. గవర్నర్ అనుమతి లేకుండా రాజ్యాంగానికి విరుద్ధంగా చంద్రబాబును అరెస్ట్ చేశారు. ఎఫ్ఐఆర్‌లో పేరు లేకుండా చంద్రబాబును అరెస్ట్ చేయటం దుర్మార్గం.




# మొదటిరోజు చంద్రబాబుతో ముగిసిన సిఐడి విచారణ.

ఆంధ్ర ప్రగతి రాజమండ్రి సెప్టెంబర్ 23:

స్కిల్ డెవలప్మెంట్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు తొలి రోజు కస్టడీ ముగిసింది. విజయవాడలోని ఏసీబీ కోర్టు ఆదేశాల మేరకు చంద్రబాబును రెండు రోజుల కష్టడికితీసుకున్న సిఐడి అధికారులు శనివారం నాడు మొదటి రోజు న్యాయవాదుల సమక్షంలో చంద్రబాబును విచారించారు. విచారణ రాజమండ్రి సెంట్రల్ జైలులోని కాన్ఫరెన్స్ హాలులో కీలక ఫైళ్లను చంద్రబాబు ముందు ఉంచి ఈ విచారణ చేపట్టారు. సుమారు ఆరు గంటల పాటు ఈ విచారణ సాగినట్లు తెలుస్తోంది. ఉదయం 9:30 గంటలకు సెంట్రల్ జైలుకు వచ్చిన అధికారులు.. ఉదయం 11:30 గంటలకు విచారణ ప్రారంభించారు. ఉద్దేశపూర్వకంగానే విచారణలో జాప్యం చేశారని చంద్రబాబు తరఫు లాయర్లు ఆరోపిస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటలకు చంద్రబాబుకు వైద్య పరీక్షలు చేశారు. అనంతరం విచారణ ప్రక్రియను మొదలుపెట్టారు.


మధ్యాహ్నం ఒంటి గంటకు చంద్రబాబుకు లంచ్ బ్రేక్ ఇచ్చారు. ఈ లంచ్ బ్రేక్ గంట ఇచ్చినట్లు సమాచారం. లంచ్ బ్రేక్ తర్వాత కూడా చంద్రబాబును సీఐడీ అధికారులు విచారించారు. ప్రధానంగా చంద్రబాబుకు సీఐడీ అధికారుల బృందం 50 ప్రశ్నలు సంధించినట్లు తెలుస్తోంది. మొత్తం సీఐడీ బృందం 120 ప్రశ్నలతో వెళ్లిందని.. అయితే ఇందులో 50 ప్రశ్నలు మాత్రమే అడిగినట్లు టాక్ నడుస్తోంది. స్కిల్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టును రూ.3,300 కోట్ల ప్రాజెక్టుగా ఎలా నిర్ణయించారు?, సీమెన్స్ కంపెనీకి తెలియకుండా ఆ కంపెనీ పేరుతో జీవో ఎలా ఇచ్చారు అంటూ ప్రశ్నించినట్లు సీఐడీ వర్గాలు అంటున్నాయి. అయితే ఈ కేసులో తన ప్రమేయం లేదని సీఐడీ అధికారులకు చంద్రబాబు స్పష్టం చేసినట్లు సమాచారం. కాగా చంద్రబాబు విచారణలో 9 మంది సీఐడీ అధికారులు పాల్గొన్నారు. సీఐడీ అధికారులతో పాటు ఇద్దరు మీడియేటర్లు, ఒక వీడియో గ్రాఫర్ ఉన్నారు. సీఐడీ డీఎస్పీ ధనుంజయుడు ఆధ్వర్యంలో ఈ విచారణ సాగింది. విచారణ సమయంలో చంద్రబాబు తన న్యాయవాదితో మాట్లాడుకునే వెసులుబాటు కల్పించారట. ఆదివారం నాడు ఈ కేసుకు సంబంధించి రెండోరోజు విచారణ జరగనుంది. ఏసీబీ




కోర్టు తీర్పు ప్రకారం చంద్రబాబు చెప్పిన సమాధానాలు రికార్డు చేసి సీఐడీ అధికారులు ధర్మాసనానికి సమర్పించాల్సి ఉంటుంది.

# అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించడమే వైసిపి ప్రభుత్వం చేసే పని!

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 23:



ఆంధ్రప్రదేశ్లో అరాచక పాలన కొనసాగుతుందంటూ జగన్ ప్రభుత్వం పై ఏపీ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటినుంచి ఏపీలో అరాచకాలు అక్రమాలు పెరిగిపోయాయని విమర్శించారు. ప్రజావేదిక కూల్చటం నుంచి ప్రభుత్వాన్ని ప్రశ్నించినవారిపై అక్రమంగా కేసులు బనాయించటం వారిని జైళ్లకు పంపించే రాక్షస పాలన సాగుతోంది అంటూ ఘాటు విమర్శలు చేశారు.జగన్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కూల్చివేతల్ని కొనసాగిస్తున్నారని మండిపడ్డారు. ప్రజావేదికను కూల్చేయటం నుంచి ప్రశ్నించినవారిపై అన్యాయంగా కేసులు పెడుతున్నారని జైళ్లకు పంపిస్తున్నారని విమర్శించారు. ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా నిర్మాణాత్మకంగా ముందుకెళుతుంది కానీ జగన్ ప్రభుత్వం మాత్రం ప్రజావేదికను కూల్చటం ప్రారంభించిన ఈనాటికి అటువంటి కూల్చివేతల్నే కొనసాగిస్తోదంటూ విమర్శించారు. జగన్ కు కేవలం కక్షపూరిత పాలన తప్ప అభివద్ధి అనేది లేకుండా చేశారని..కూల్చివేతల్ని మానుకోవాలని..కక్ష సాధింపుచర్యలు రాష్ట్రానికి చేటు తెస్తాయని అన్నారు.

ఏపీలో అమ్ముతున్న మద్యంలో వస్తున్న సమస్యల గురించి కేంద్ర ఆరోగ్య శాఖకు లేఖ రాశానని తెలిపారు. మద్యం పేరుతో జరుగుతున్న దోపిడీ గురించి సీబీఐతో విచారణ జరిపించాలని లేఖలో వెల్లడించారని తెలిపారు. అలాగే చంద్రబాబును అరెస్ట్ చేస్తే ఢిల్లీ బీజేపీ పెద్దలు ఎందుకు స్పందించటంలేదు అని మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తు..చంద్రబాబు అరెస్టుకు కేంద్రానికి సంబంధమేంటి..? అని ప్రశ్నించారు. ఈ కేసును సీఐడీ విచారిస్తోంది. సీఐడీ రాష్ట్ర ప్రభుత్వం అధీనంలో ఉన్న సంస్థ అంటూ చెప్పుకొచ్చారు.అలాగే ఏపీలో రాజకీయ పొత్తుల గురించి మాట్లాడుతు..బీజేపీతో పొత్తులో ఉన్నామని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చెప్పారని తాము కూడా అదే చెబుతున్నామని జనసేనతో బీజేపీ పొత్తులోనే ఉందని తెలిపారు. టీడీపీ బీజేపీతో వెళితే బాగుంటుందని పవన్ అన్నారని..కానీ పొత్తుల విషయంలో కేంద్ర బీజేపీ పెద్దలే నిర్ణయం తీసుకుంటారని ఆ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామని స్పష్టంచేశారు.



# జగన్ కు బెయిల్ డే శుభాకాంక్షలు తెలిపిన నారా లోకేష్.

ఆంధ్ర ప్రగతి అమరావతి సెప్టెంబర్ 23:
సీఎం జగన్కు బెయిల్ డే పదో వార్షికోత్సవ శుభాకాంక్షలు అంటూ టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఒక ప్రకటన విడుదల చేశారు. 42 వేల కోట్లు ప్రజాధనం దోచేసి, సీబీఐ-ఈడీ పెట్టిన 38 కేసుల్లో ఏ1 అయినా పదేళ్లుగా బెయిలుపై ఉన్న ఆర్థిక ఉగ్రవాది జగన్ అంటూ ఎద్దేవా చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థల్ని ధ్వంసం చేస్తూ, రాజ్యాంగాన్ని కాలరాస్తూ, నీతిమంతుల్ని జైలుకు పంపుతున్నారని ప్రస్తావించారు. జైలులో ఉండాల్సిన జగన్ పదేళ్లుగా బెయిలుపై ఉంటే, జనంలో ఉండాల్సిన చంద్రబాబు జైలులో ఉన్నారని నారా లోకేష్ ఆగ్రహించారు.



# సెప్టెంబర్ 29న చలో విజయవాడ పోస్టర్ విడుదల.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 23:
నంద్యాల పట్టణంలోని నరసింహయ్య భవనంలో ఈనెల 29న కెవిపిఎస్ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఉమ్మడి సంఘాల చలో విజయవాడ పోస్టల్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సుధాకర్, కెవిపిఎస్ జిల్లా కోశాధికారి ఏసేపు, మరియు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు డేవిడ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దళిత, గిరిజనులకు సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఎస్సీ ,ఎస్టీ కేసులు నిర్వీర్యం చేయడం జరుగుతుంది .అలాగే సబ్ ప్లాన్ చట్టాన్ని పూర్తిగా ఎత్తివేయడం జరిగింది .అలాగే ఎస్సీ కార్పొరేషన్ నిధులను దారి మళ్ళించడం ఎస్సీ ఎస్టీలకు ఉన్న 26 రకాల పథకాలు ఎత్తివేయడం పూర్తి అన్యాయం అన్నారు. అసైన్మెంట్ చట్టంలో కొత్త ఆర్డినెన్స్ తీసుకొచ్చి పేదలకు భూములు లేకుండా చేయడం జరుగుతుంది అన్నారు. ఇప్పటికీ భూమిలేని నిరుపేదలు లక్షల్లో ఉన్న భూ పంపిణీ చేయకపోవడం పూర్తి అన్యాయమని అదేవిధంగా పేదలకు పంచడానికి భూములు ఉన్న వాటిని పరిశ్రమలకు, పెద్దలకు కట్టబెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. దళితవాడలో అనేకరాల సమస్యలు ఉన్న ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు .కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మనువాద సిద్ధాంతంతో దళిత ,గిరిజనులను అణచివేస్తుందన్నారు.కావున దళితులను అన్ని విధాల ఆదుకోవాలని ఈనెల 25 ,26 తేదీలలో నంద్యాల జిల్లా వ్యాప్తంగా దళిత రక్షణ యాత్ర నిర్వహించి సెప్టెంబర్ 29న చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బంగారం ,సుబ్బరాయుడు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి భూమా అఖిలప్రియ దీక్షను భగ్నం చేయడాన్ని ఖండిస్తున్నాం.

-ఆళ్ళగడ్డ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య.

ఆంధ్ర ప్రగతి ఆళ్ళగడ్డ సెప్టెంబర్ 23:
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా చంద్రబాబు నాయుడుని నంద్యాలలో అరెస్టు చేసిన స్థలంలోనే మాజీ మంత్రి భూమా అఖిలప్రియ గారు నిరసన దీక్షను పోలీసులు భగ్నం చేయడాన్ని తీవ్రంగా ఖండించిన ఆళ్ళగడ్డ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య. భూమా అఖిలప్రియ గారిని మహిళా అని కూడా చూడకుండా అర్ధరాత్రి రెండు గంటలకు అరెస్టు చేసి ఆళ్ళగడ్డ వారి ఇంటి దగ్గర వదిలి పెట్టడాన్ని తీవ్రంగా ఖండించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఇచ్చినటువంటి రాజ్యాంగానికిలోబడి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా శాంతియుతంగా నిరసన దీక్ష చేసే హక్కు భారతదేశంలో ప్రతి ఒక్క పౌరుడికి ఉందని రాజ్యాంగానికి అనుగుణంగానే భూమా అఖిలప్రియ నిరసన దీక్ష చేపట్టారని, రాష్ట్రంలో వైయస్సార్సీపి ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష నాయకులు ప్రజల తరపున చేపడుతున్నటువంటి కార్యక్రమాలను అడ్డుకుంటూ లేని సెక్షన్ 30, 144 సెక్షన్ల అమలు చేస్తూ అధికార దుర్వినియోగంతో పోలీసు వ్యవస్థతో ప్రజల తరఫున పోరాడుతున్న వారి గొంతుని నొక్కుతున్నారని తెలియజేశారు. రాష్ట్రంలో ఆరు నెలల తరువాత జనసేన,




టిడిపి, బిజెపి కూటమితో కూడిన ప్రజా ప్రభుత్వం రాబోతుందని, ప్రభుత్వ అధికారులు, పోలీసులు గుర్తుపెట్టుకోవాలని తెలియజేశారు. ఏదైతే వైఎస్ఆర్సిపి నాయకులు కక్షపూరిత చర్యలు చేపడుతున్నారో 2024 తర్వాత ప్రతి చర్యలు కూడా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు పసుల నరేంద్ర యాదవ్, వేముల కోటి, రాచంశెట్టి వెంకటసుబ్బయ్య, రమణచారి, దేవా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# పాణ్యంలో పేరుకే సామాజిక ఆరోగ్య కేంద్రం

●అందులో డాక్టర్స్ ఉండరు.

●వైద్యం కు సరిపడే పరికరాలు సూన్యం.

●నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తున్న వైద్యులు.

ఆంధ్ర ప్రగతి పాణ్యం సెప్టెంబర్ 23:
పాణ్యం లో గవర్నమెంట్ హాస్పిటల్ కోసం కోట్ల రూపాయలు ఏర్పాటుతో కటించారు అయితే హాస్పిటల్ లోపలికి వెళ్ళడానికి సీసీరోడ్డు లేక బురదలో నడవవలసిన పరిస్థితి వెళ్ళవలసి వస్తుంది అన్నారు. వనం వెంకటాద్రి మాట్లాడుతూ చుట్టూ ప్రక్కల పద్దెనిమిది గ్రామాల ప్రజలు నిత్యం వందల సంఖ్యలో హాస్పిటల్ కు వస్తుంటారు. ప్రజలు గుంతలు గుంతలాల లో వాహనాలు కూడా పోలేక రోగులు నడవలేక కింద పడిపోతున్నారు. హాస్పిటల్ లోపల డాక్టర్స్ మందులు, రోగులకు వైద్యం కు సరిపడే పరికరాలు లేవు రక్త పరీక్ష ఎక్సరే, స్కానింగ్లు, టెస్టులు చేయాలంటే వందల, వేల రూపాయలు తో బయట చేపించుకోవాలి డబ్బులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికయినా అధికారులు స్పందించి ప్రజలకు సీసీ రోడ్డు, పరికరాలు ఎల్లప్పుడూ డాక్టర్స్, అందుబాటులో ఉండాలని డాక్టర్స్ నిర్లక్ష్యం వహిస్తే కలెక్టర్ ఆఫీసను ముట్టడిస్తామని భారత విద్యార్థి ఫెడరేషన్, నంద్యాల జిల్లా సహాయ క కార్యదర్శి బత్తిని ప్రతాప్అన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీను,రంగన్న రాజు, ప్రజలు పాల్గొన్నారు.





## మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసిన డైరెక్టర్ అబ్దుల్ కలాం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 23:
ఇటీవల ఎంఎస్ఎమ్ఈ నూతన డైరెక్టర్ గా నియమితులైన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు అబ్దుల్ కలాం మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డిని శనివారం మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించారు.



## శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ లక్ష116 విరాళం.



ఆంధ్రప్రగతి రుద్రవరం సెప్టెంబర్23:
రుద్రవరం మండలం లోని కొండమాయపల్లె పంచాయతీ వెలగలపల్లి గ్రామ పొలిమేరలో వెలిసిన శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి కోసం దాతలు రూ లక్ష,116 నగదు విరాళం అందజేశారు. శనివారం సందర్భంగా స్వామి అమ్మవార్లకు అభిషేకాలు కుంకుమార్చన మరియు విశేష పూజలు నిర్వహించడం జరిగినది. అలాగే బాలలయంలో ఉన్నటువంటి ఎనిమిది వందల యాభై సంవత్సరాలు గల పాత వెంకటేశ్వర స్వామి గుడి నిర్మాణానికి రుద్రవరం గ్రామ వాస్తవ్యులు గంధం నాగిరెడ్డి వీరమ్మ దంపతులు 100116 అక్షరాల ఒక్క లక్ష నుటాపదహారు రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగినది .ఈ కార్యక్రమంలో దేవస్థానంఅధ్యక్షులు సింగతల మధుసూదన్ రెడ్డి ఉపాధ్యక్షులు లింగం వెంకట రంగనాయకులు శెట్టి కోశాధికారి కానాల ఈడిగ వెంకట నరసింహులు , గంధం రఘునాథరెడ్డి ,గంధం ప్రతాప్ రెడ్డి ,గంధం మల్లీశ్వరి రెడ్డి ,గంధం వెంకటేశ్వర రెడ్డి, శ్రీనివాసరెడ్డి తదితరులుపాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్టుపై జగన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి.

ఏడు, ఎనిమిది లక్షల కోట్ల బడ్జెట్ ఉండగా.. రూ.371 కోట్లకు చంద్రబాబు ఆశ పడతారా?, కక్ష సాధింపు చంద్రబాబుకు చేతకాదు.. జగన్ మాదిరి క్రిమినల్ అంతకంటే కాదు. అధికార మైకంలో ఉండి అహకారంతో జగన్ పరిపాలన చేస్తున్నారు. జగన్ గెలవాలని ఇదే ఎన్టీఆర్ ఘాట్‌లో ఆకాంక్షించాను. నా మాటతో దళిత వర్గాలన్నీ ఏకమై జగన్‌ను గెలిపించాయి. తల్లిని ఇంటి నుంచి బయటకు పంపిన చరిత్ర జగన్‌ది. అన్న కోసం పాదయాత్ర చేసిన షర్మిలకు జగన్ అన్యాయం చేశారు. రాజధాని లేని రాజ్యాన్ని ఏలుతోన్న నియంత జగన్. ఏపీకి తప్పా.. తెలంగాణ సహా అన్ని రాష్ట్రాలకు రాజధాని ఉంది. పిచ్చి నెత్తికెక్కింది. భయభ్రాంతులకు క్రియేట్ చేసి జగన్ రాజ్యం ఏలుతున్నారు. ఏపీలో ప్రజాస్వామ్య వాదులు మేల్కొనాలి." అని పిలుపునిచ్చారు.

-కేసీఆర్ స్పందించాలి

"చంద్రబాబు అరెస్ట్‌పై తెలంగాణ సీఎం కేసీఆర్ స్పందించాలి. చంద్రబాబు ప్రభుత్వంలో కేసీఆర్ పనిచేశారు. నేను ఎన్టీఆర్ ప్రభుత్వంలో పనిచేశాను. రాజకీయాలు పక్కన పెట్టి కేసీఆర్ స్పందిస్తే.. ప్రజాస్వామ్యానికి మంచిది. నేను బీఆర్ఎస్‌లోనే ఉన్నాను. వ్యక్తిగతంగానే చంద్రబాబు అరెస్ట్‌పై స్పందిస్తున్నాను. జగన్.. చంద్రబాబు నెత్తిన పాలు పోశారు. ఎన్నికల్లో చంద్రబాబు గెలుస్తారు. జగన్ మాదిరి దుర్మార్గం పరిపాలన రాజశేఖరరెడ్డి చేయలేదు." అని మోత్కుపల్లి వ్యాఖ్యానించారు.

-జగన్ క్షమాపణ చెప్పాలి

చంద్రబాబు అరెస్ట్‌పై జగన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. త్వరలో రాజమండ్రి వెళ్ళి నారా భువనేశ్వరిని పరామర్శిస్తా. అవకాశమిస్తే జైల్లో ఉన్న చంద్రబాబును కూడా పరామర్శిస్తా. రానున్న ఎన్నికల్లో దళితులు జగన్‌కు ఓట్లు వేయరు గాక వేయరు. చంద్రబాబు అరెస్ట్‌కు జగన్ మూల్యం చెల్లించుకోక తప్పదు. జగన్ ఎవరకీ అక్కరకు రాని ముఖ్యమంత్రి. దళితుల ప్రాణాలకు జగన్‌కు లెక్క లేదు. జగన్ పాలనలో డాక్టర్ సుధాకర్ సహా.. కాకికాడ, పులివెందుల, చీరాల్లో దళితులపై హత్యలు జరిగాయి." అని మోత్కుపల్లి గుర్తుచేశారు.

-బాబుకు మద్దతుగా దీక్ష చేస్తా

చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా దీక్ష చేయబోతున్నట్లు మోత్కుపల్లి ప్రకటించారు. ఆదివారం ఎన్టీఆర్ ఘాట్ దగ్గర ఒక్క రోజు నిరసన దీక్ష చేయనున్నట్లు వెల్లడించారు

# పెండింగ్లో ఉన్న భూ హక్కు పత్రాలు వెంటనే పంపిణీ చేయండి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 23:
సర్వే పూర్తయిన గ్రామాలలో పెండింగ్ లో ఉన్న స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను సోమవారం సాయంత్రంలోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డిలు మండల తాసిల్దార్లను ఆదేశించారు.

శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో భూసేకరణ, పిఓఎల్ఆర్ రీ సర్వే, స్టోన్ ప్లాంటేషన్, భూ హక్కు పత్రాల పంపిణీ తదితర రెవిన్యూ అంశాలపై తాసిల్దార్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారు సమీక్షించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ సర్వే కార్యక్రమంలో భాగంగా సర్వే పూర్తయిన గ్రామాలలో పెండింగ్ ఉన్న స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను సోమవారం సాయంత్రంలోగా పూర్తి చేయాలని మండల తాసిల్దార్లను ఆదేశించారు. భూ హక్కు పత్రాల పంపిణీకి సంబంధించి సీసీఎల్ఎ ప్రత్యేక దృష్టి సారించిందని... ఈ నేపథ్యంలో పెండింగులో ఉన్న 50 గ్రామాల్లో సోమవారం లోగా భూహక్కు



పత్రాలు పంపిణీ చేయాలన్నారు.

జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 167కె జాతీయ రహదారికి సంబంధించి పెండింగ్లో ఉన్న 10 గ్రామాల అవార్డ్స్ ను పాస్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని సంబంధిత మండల తాసిల్దార్ లను ఆదేశించారు. వెలుగోడులో 2 గ్రామాలు, నంద్యాల 4, బండి ఆత్మకూరు 2, ఆత్మకూరు 2 గ్రామాలలో పెండింగ్లో ఉన్నాయని అవార్డ్స్ ప్రక్రియను పూర్తి చేసి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. అన్ని మండలాల్లో పెండింగ్ లో ఉన్న మ్యుటేషన్ దరఖాస్తులు బియాండ్ ఎస్ఎల్ఏ లోకి వెళ్లకుండా నిర్ణీత గడువులోగా పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన రెవిన్యూ అంశాలను కాల పరిమితి లోపు పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో, అంకితభావంతో పనిచేయాలని అన్ని మండలాల తాసిల్దారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో లో డిఆర్ఓ పుల్లయ్య, సంబంధిత డివిజన్, మండలాల ఆర్డీవోలు, తాసీల్ధార్లు, సెక్షన్ సూపరింటెండెంట్ లు, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు



## మాజీ సీఎం చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారు.

ఆంధ్ర ప్రగతి పొద్దుటూరు సెప్టెంబర్ 23:
తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి, నారా చంద్రబాబునాయుడు పై అరాచక జగన్ ప్రభుత్వం మోపిన అక్రమ కేసులు, అరెస్టును తీవ్రంగా ఖండిస్తూ, కడిగిన ముత్యములా చంద్రబాబు బయటకు రావాలని కోరుకుంటూ ప్రొద్దుటూరు అసెంబ్లీ టిడిపి ఇన్చార్జి డాక్టర్ జీ వీ ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు టిడిపి కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన రిలే నిరాహార దీక్షల లో భాగంగా 11 వ రోజు నిరాహార దీక్ష 23వ తేదీ శనివారం జరిగింది. ఈ దీక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టిడిపి రాష్ట్ర కార్యదర్శిగా, ప్రొద్దుటూరు అసెంబ్లీ టిడిపి పరిశీలకుడు ఏవిఆర్ ప్రసాద్ సంఘీభావంగా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ప్రొద్దుటూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు ఈవి సుధాకర్ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు, పలువురు నియోజకవర్గ ముఖ్య నాయకులు తో కలిసి రిలే నిరాహార దీక్షలో కూర్చున్నారు.వైసీపీ దౌర్జన్యాలు బెదిరింపులకు భయపడేది లేదని, ప్రజా సమస్యలపై పోరాటం, ప్రజా సంక్షేమం కోసం టిడిపి మినీ మేనిఫెస్టో అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకెల్లాలని పార్టీ నాయకులు కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది. సాయంత్రం 5 గంటలకు దీక్ష లో కూర్చున్న నాయకులకు నిమ్మరసం ఇచ్చి రిలే నిరాహార దీక్షను విరమింప చేయడం జరిగింది.

# బహుజనులంతా కలిసి రాజ్యాధికారం తెద్దాం.-బిఎస్పీ పార్టీ.

ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు సెప్టెంబర్ 23:.
బహుజనులంతా ఏకమై బహుజన రాజ్యాధికారం సాధించాలని బిఎస్పి పార్టీ కర్నూలు జిల్లా అధ్యక్షులు మహేంద్ర జిల్లా ఇన్చార్జి లాజరు నియోజకవర్గ ఇన్చార్జీలు ఎల్ స్వాములు నాగన్నలు పిలుపునిచ్చారు.

మహాత్మా పూలే చత్రపతి సాహు మహారాజ్ నారాయణగురు సామాజిక రాజకీయ ఉద్యమాలు అడుగుజాడల్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన భారత రాజ్యాంగాన్ని పటిష్టంగా అమలు చేసే లక్ష్యంతో రాజ్యాధికారమే పరమావధిగా బహుజనుల భవిష్యత్తు కోసం బెహన్జీ మాయావతి తలపెట్టిన గ్రామ గ్రామానికి బీఎస్పీ కార్యక్రమాల్లో భాగంగా నంద్యాల జిల్లా నందికొట్కూరు నియోజకవర్గం పగిడాల మండలంలోని నెహ్రూ నగర్ లో వారు పర్యటించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్రంలోని ఆధిపత్య కుల వైసీపీ.టిడిపి.నాయకులు వెనుకబడిన కులాలకే మా ప్రాధాన్యత అంటూ జగన్మోహన్ రెడ్డి మరో 25



సంవత్సరాలు చంద్రబాబు (లోకేష్ )మరో ముప్పై సంవత్సరాలు పరిపాలించాలని ప్రణాళికలు వేసుకుంటూ మన ఓట్లు దండుకునేందుకు సంక్షేమ పాదయాత్ర నాటకాలు మొదలుపెట్టారు.ఒక్కరు కూడా వెనుకబడిన కులాలను పట్టించుకున్న పాపాన పోలేదు. అగ్రకులాల మనువాద పార్టీల మాయ రాజకీయంతో అధికారానికి దూరమైన ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కోసమే బహుజన సమాజ్ పార్టీని స్థాపించారని. బహుజన సమాజ్ పార్టీ 85% గా ఉన్న ప్రజలందరిని కలుపుకుని ఏర్పడింది. అంబేద్కరిజమే సిద్ధాంతంగా ఏర్పడిన బీఎస్పీ ద్వారా అన్ని కులాలకు న్యాయం జరుగుతుంది . తాత్కాలిక ప్రయోజనాలకు అధికారం లేని పదవులకు ఆశపడి మోసపోకుండా మన మహా పురుషుల త్యాగాల ఫలితంగా ఏర్పడిన బహుజన సమాజ్ పార్టీ ద్వారా నిజమైన రాజ్యాధికారాన్ని సాధించాలంటే ఏనుగు గుర్తుకే మన ఓటు వేసి రాజ్యాధికారం చేజిక్కించుకోవాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో నెహ్రూ నగర్ గ్రామ బీఎస్పీనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# శ్రీ విద్య ప్రైవేట్ పాఠశాలను సీజ్ చేయాలి.

**చిన్నారి కీర్తన కుటుంబానికి యాజమాన్యం 25 లక్షల నష్టం పరిహారం చెల్లించాలి.**

**ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు- పుల్లలరేవు మంజునాథ్.**

ఆంధ్ర ప్రగతి గుంతకల్లు సెప్టెంబర్ 23:
గుంతకల్లు పట్టణంలో ఉన్న శ్రీ విద్య ప్రైవేట్ పాఠశాల తరగతులను రేకుల షెడ్డులో నడుపుతున్నారు. అదే పాఠశాలలో మూడవ తరగతి చదువుతున్న చిన్నారి కీర్తన శుక్రవారం మధ్యాహ్నం పాఠశాల ఆవరణంలో బండ విరిగి చిన్నారి కీర్తన మరణించింది. రేకుల షెడ్డులో తరగతులు నిర్వహిస్తూ చిన్నారి కీర్తన మృతికి కారకులైనటువంటి శ్రీ విద్య ప్రైవేట్ పాఠశాలను సీజ్ చేసి పాఠశాల యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు



మంజునాథ్ డిమాండ్ చేశారు. చిన్నారి కుటుంబానికి పాఠశాల యాజమాన్యం 25 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలని అన్నారు అదేవిధంగా శ్రీ విద్య ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి సౌకర్యం లేకుండా పాఠశాలను నడుపుతున్నారు అని అన్నారు. చిన్నారి కుటుంబానికి వెంటనే న్యాయం చేయాలి లేని పక్షంలో శ్రీ విద్యా ఇంగ్లీష్ మీడియం పాఠశాల ముందు పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారం చుడతామని అని తెలిపారు ఈ కార్యక్రమంలో నవీన్, మహేంద్ర, మహేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# విచ్చలవిడిగా అటవీ జంతువుల మాంసం విక్రయాలు..?

ఆంధ్ర ప్రగతి మహానంది సెప్టెంబర్ 23:
విచ్చలవిడిగా అటవీ జంతువుల మాంసాన్ని విక్రయిస్తున్నట్లు? విశ్వాసనీయ సమాచారం. జంతువును బట్టి 300 రూపాయలు నుండి 500 రూపాయల వరకు విక్రయిస్తున్నారన్న ఆరోపణలు వస్తున్నాయి. గుట్టు చప్పుడు కాకుండా వ్యవహారం నడుస్తున్నట్లు తెలుస్తుంది. అటవీ శాఖలోని తాత్కాలికి సిబ్బంది ఒకరిద్దరు ప్రధాన పాత్ర పోషిస్తున్నట్లు సమాచారం. వర్షాభావ పరిస్థితులు నెలకొన్న దృష్ట్యా అడవి జంతువులు నీటి కోసం బయటికి వస్తాయని ఆ ప్రాంతాన్ని గుర్తించి ఉచ్చులు లేదా విద్యుత్ ద్వారా వాటిని చంపి వాటి మాంసాన్ని విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే అటవీ అధికారులు సంబంధిత వ్యక్తులను గుర్తించి అదుపులోనికి తీసుకొని విచారించి వదిలివేసినట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అందులో పనిచేసే తాత్కాలిక ఉద్యోగి ఒకరిద్దరు హస్తం ఉందన్న భావనతోనే వదిలేసినట్లు తెలుస్తుంది. విద్యుత్ ద్వారా అడవి జంతువులను చంపడానికి వినియోగించే కొన్ని కర్రలు బయటపడ్డట్లు తెలుస్తుంది. మహానంది మండలమే కాక ఆనుకొని ఉన్న చుట్టూప్రక్క మండలాలు, గ్రామాలకు కూడా రహస్యంగా సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి.



## దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధి కొరకు ఇలాంటి కార్యక్రమాలు చేయడము చాలా సంతోషం

38 వార్డులో ఉన్న పురపాలక ప్రాథమికోన్నత ఉర్దూ పాఠశాలలో చైతన్య కళాభారతి నంద్యాల వారి ఆధ్వర్యంలో ఆశ చారిటీ యూకే వారి ఆర్థిక సహకారంతో విద్యార్థులకు సురక్షితమైన మరియు పరిశుభ్రమైన త్రాగునీరు అందించడానికి ఒక చిన్న వాటర్ ప్లాంట్ పాఠశాలకు విరాళంగా ఇవ్వడం జరిగినది ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా నంద్యాల మున్సిపాలిటీ చైర్మన్ శ్రీమతి షేక్ మాబునిస గారు, వార్డు కౌన్సిలర్ శ్రీమతి %% సావిత్రమ్మగారు, వార్డ్ ఇంచార్జి టి రమణ గారు, మున్సిపాలిటీ కో ఆప్షన్ సభ్యుడైన సల్లామూలా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు చైర్మన్ మా బున్నీసా మాట్లాడుతూ దాతలు ముందుకు వచ్చి పాఠశాల అభివృద్ధి కొరకు ఇలాంటి కార్యక్రమాలు చేయడము చాలా సంతోషముగా ఉన్నది విద్యార్థుల ఆరోగ్యం కొరకు స్వచ్ఛమైన నీరు అందించడం వలన పిల్లలకు ఎలాంటి జబ్బుల బారిన పడకుండా ఉండడం జరుగుతుంది. ఎందుకంటే కలుషితమైన నీరు తాగడం వలన వాంతులు, అతిసార వ్యాధి, టైఫాయిడ్, కలరా, కామెర్లు రావడం జరుగుతుంది కాబట్టి దాతలు ఇచ్చిన ఈ ప్లాంట్ ను పిల్లలు సద్వినియోగము చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరుచున్నాను.ఈ కార్యక్రమం అంతా చైతన్య కళాభారతీ అధ్యక్షుడైన వాసగిరి విజయభాస్కరు ఆధ్వర్యంలో స్కూలు సిబ్బంది , పాఠశాల కమిటీ సభ్యులు మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# 30వ తేదీ నుండి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు.

**-వైద్య సేవలపై విస్తృత ప్రచారం కల్పించండి.**

**-వైద్యాధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్**

**డా.మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, సెప్టెంబర్ 23:
ఈనెల 30వ తేదీ నుండి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్ట ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ వైద్యాధికారులను ఆదేశించారు.

శనివారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు నిర్వహణపై అన్ని ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ కోఆర్డినేటర్ డా.జఫ్రూల్లా, జిల్లా పరిషత్ సీఈఓ సుబ్బారెడ్డి, ఆరోగ్యశ్రీ డిస్టిక్ కోఆర్డినేటర్ రూపేంద్ర నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ జిల్లాలోని 369 విలేజ్ హెల్త్ క్లినిక్ లు, 16 అర్బన్ హెల్త్ క్లినిక్ లు ఇతర ఆరోగ్య కేంద్రాలలో ఈనెల 30వ తేదీ నుండి జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల పకడ్బందీ నిర్వహణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్న జగనన్న సురక్ష క్యాంపుల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావివ్వకుండా పటిష్ట నిర్వహణకు కృషి చేయాలన్నారు. సచివాలయ ఆరోగ్య కార్యకర్తలు, ఎం ఏల్ఏ చ్ పి లు మరియు ఆశా కార్యకర్తలు వాలంటీర్ సహకారంతో ఇంటి ఇంటి సర్వే నిర్వహించి జగనన్న ఆరోగ్య సురక్ష టోకెన్ లు తప్పనిసరిగా పంపిణి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఇంటింటి సర్వేలో సాధారణ వ్యాధులతో పాటు దీర్ఘకాలిక వ్యాధులు, గర్భిణీలు, బాలింతలు తగిన బరువు లేని పిల్లలను గుర్తించి వైద్య శిబిరానికి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన మలేరియా, డెంగ్యూ ఇతర టెస్టింగ్ కిట్లను, మందుబిల్లలను ముందుగానే అందచేయాలన్నారు. ప్రతి ఆరోగ్య శిబిరంలో ఇద్దరు వైద్యాధికారులు, ఇద్దరు స్పెసలిస్ట్ డాక్టర్లు వుండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అలాగే ఏ హెచ్బి పరీక్షలు, షుగర్ పరీక్షలు, బి పి పరీక్షలు, గళ్ళ పరీక్షలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ప్రతి ఆరోగ్య శిబిరాన్ని ఎంపీడీవోలు, తాసిల్దార్ లు ప్రవేశించి పర్యవేక్షించి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల ద్వారా అందించే వైద్య సేవలపై ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. వైద్యం కోసం ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వాసుపత్రులకు వెళ్లే విధంగా అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి సంబంధించి వైద్యులు, సిబ్బంది, అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.



# ప్రజా ఆరోగ్య మే ధ్యేయంగా జగనన్న ఆరోగ్య సురక్ష.

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి సెప్టెంబర్ 23:
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రజా ఆరోగ్యమే ధ్యేయంగా జగన్ ఆరోగ్య సురక్ష క్యాంపులను సెప్టెంబరు 30వ తారీకు నుండి రాష్ట్రవ్యాప్తంగాప్రారంభిస్తున్నారు. సీఎం జగన్ ఈ నాలుగేళ్ల పరిపాలనలో వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చి పేద ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటిలో ఉన్న ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి ప్రభుత్వ సిబ్బంది వాకబు చేస్తారు. ఆ తర్వాత వైద్య శిబిరాల్లో పరీక్షలు చేసి అవసరమైన వారికి మెరుగైన వైద్యాన్ని అందిస్తారు. దీని ద్వారా అరోగ్య సమస్యలు మరింత పెద్దవై, చికిత్సకు లొంగని దశకు చేరకుండా ముందుగానే గుర్తించి, వైద్యం అందించి, ఆరోగ్యవంతులుగా చేయడం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ చేపట్టిన ఈ కార్యక్రమం లక్ష్యం. 5 దశల్లో ఈ కార్యక్రమం అమలు చేయనున్నారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 15 నుంచి వాలంటీర్లు ఇంటింటికి తిరిగి ప్రజల ఆరోగ్య వివరాలు నమోదు చేస్తున్నారు.
ప్రజల సమస్యల పరిష్కారానికి చేపట్టిన 'జగనన్న సురక్ష' కార్యక్రమం తరహాలోనే 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో కూడా సిబ్బంది ఇంటింటికీ వెళ్లి, ప్రజల ఆరోగ్య సమస్యలు, అవసరాలు తెలుసుకొని వాటిని పరిష్కరిస్తారు.
తొలుత వాలంటీర్లు, గృహ సారథులు, ప్రజాప్రతినిధులు వారి పరిధిలోని ఇళ్లను సందర్శించి, ప్రజలందరికీ ఈ కార్యుక్రమం గురించి అవగాహన కల్పిస్తారు. తొలి దశ వైద్య శిబిరాలు నిర్వహించే పట్టణాలు/గ్రామాల్లో ముందుగా ఈ క్యాంపెయిన్ మొదలవుతుంది.
డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం సేవలను కూడా వివరిస్తారు. అవసరుమైన వారు ఈ పథకం కింద ఉచిత వైద్య సేవలను ఏ విధంగా పొందాలో తెలియుజేస్తారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 1.60 కోట్లకు పైగా గృహాల్లో ఆరోగ్యశ్రీ సేవలను వివరిస్తూ ప్రత్యేక బ్రోచర్‌ను వాలంటీర్లు అందజేస్తారు. పథకం కింద ఎన్ని రకాల జబ్బులకు చికిత్స అందిస్తారు, వైద్యం అందించే ఆస్పుత్రులు, వాటి చిరునామాలు, ఇతర వివరాలు ఉంటాయి. అదే విధంగా స్మార్ట్ ఫోన్లలో ఆరోగ్యశ్రీ సిటిజెన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి దాని వినియోగంపై అవగాహన కల్పిుస్తారు.ఆ తర్వాత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ (సీహెచ్‌వో), ఏఎన్ఎం, ఆశా వర్కర్లు ఇంటింటికీ వచ్చి ఆరోగ్యుపరమైన అంశాలపై వాకబు చేస్తారు. ఆ ప్రాంతంలో హెల్త్ క్యాంప్ నిర్వహించే రోజు, ప్రాంతం తెలిపి, ఆరోజున అందుబాటులో ఉండాలని ప్రజలకు చెబుతారు. ఈ నెల 30 నుంచి మొదుటి దశ వైద్య శిబిరాలు (హెల్త్ క్యాంప్‌లు) ప్రతి మండలంలో ఏదో ఒక పట్టణం/గ్రామంలో నిర్వుహిస్తారు. ఇందులో వైద్యులు, ఇతర సిుబ్బంది ప్రజులకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు ఉచితంగా చేస్తారు. మందులు కూడా ఉచితంగా ఇస్తారు. అవసరమైన వారిని సమీపంలోని పెద్ద ఆస్పత్రులకు పంపించి, ఆరోగ్య శ్రీ పథుకం ద్వారా ఉచితంగా వైద్యం అందిస్తారు.ప్రత్యేక చర్యలు చేపట్టారు. రాష్ట్రంలోని ఆస్పత్రులను ఆధునీకరించి, వైద్య సేవలను మెరుగు పరిచారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ విధానంతో వైద్య సేవలను ప్రజల ముంగిటకే చేర్చారు. ఇప్పుడు ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి వాకబు చేసి, ముందస్తుగానే వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్య క్రమాన్ని చేపట్టారు.
ఆరోగ్య అంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యుక్రమానికి శ్రీకారం చుట్టినట్టు వైద్య, ఆరోుగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం.టి. కృష్ణబాబు




చెప్పారు. ఈ కార్యుక్రమం అములుకు అనుసరించాల్సిన మార్గదర్శుకాలుపై ఆయన ఉత్తర్వులు జారీ చేశారు. ఐదు దశల్లో కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు వెల్లుడించారు. తొలి దశలో క్యాంపెయిన్, రెండో దశలో ప్రజల ఆరోగ్యంపై వాకబు, ఏడు రకాల వైద్య పరీక్షలు చేస్తారని తెలుపారు. మూడో దశలో మరో మారు హెల్త్ క్యాంప్‌లపై ప్రజలకు అవగాహన కల్పిుస్తామన్నారు. నాలుగో దశలో వైద్య శిబిురాలు నిర్వహిస్తామని చెప్పారు. ఐదో దశలో కాలానుగుణంగా ఫాలోఅప్ సేములు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమం నిుర్వహణలో గ్రామ, వార్డు సచివాలయాలు, ముహిుళా, శిశు సంక్షేమ, విద్య, మున్సిపల్, గిరిజన శాఖల బాధ్యతలను ఉత్తర్వుల్లో తెలియజేశారు. ప్రజారోగ్యమే లక్ష్యంగా దూసుకుపోతున్న జగనన్న ఆరోగ్యరక్ష.
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం అయిన జగనన్న ఆరోగ్య సురక్షతో, ప్రతి గడప గడపకు తిరిగి వాలంటీర్లు ప్రజల ఆరోగ్యపరిస్థితిని వాకబు చేస్తున్నారు. ప్రతి ఇంటిలోని కుటుంబ సభ్యులకు ఏడు ప్రాథమిక పరీక్షలు చేసి ఏవైనా సమస్యలు ఉంటే వాటిని గుర్తించి పరిష్కంచేందుకు ప్రభుత్వం సమగ్ర సర్వేను నిర్వహిస్తోంది.
రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు ఏఎన్ఎమ్ లు 11.2 లక్షల గృహాల్లో సర్వే చేపట్టారు. ఫలితంగా 30 లక్షల మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారందరికి మొత్తంగా 36 లక్షల వైద్య పరీక్షలు చేశారు.

# బొగ్గులైన్ ఇస్లాంపేట ప్రజలకు అండగా నవజ్యోతి హ్యూమన్ రైట్స్ అధినేత.




ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 23:
భారతదేశ సెంట్రల్ రెవెన్యూ మినిస్టర్ కు బొగ్గు లైన్ మరియు ఇస్లాంపేట పేద ప్రజల ఇళ్లను స్థిరనివాసం చేసి వారు నివసిస్తున్న వారి ఇంటిని వారికే రిజిస్టర్ చేయవలసినది గా ఫిర్యాదు చేసిన నవ జ్యోతి హ్యూమన్ రైట్స్ అధినేత శ్రీ పల్లె బాల మద్దిలేటి బొగ్గు లైన్ మరియు ఇస్లాంపేట పేద ప్రజల ఇల్లులను కాపాడి అవినీతి అధికారుల అరాచకాలకు అడ్డుకట్ట వేసేందుకు భారతదేశ సెంట్రల్ రెవెన్యూ మినిస్టర్ కు ఫిర్యాదు చేసిన నవజ్యోతి హ్యూమన్ రైట్స్ అదినేత పల్ల. బాలమద్దిలేటిఏ బాలు, బొగ్గు లైన్ మరియు ఇస్లాంపేట పేద ప్రజలు పెట్రోల్ పోసుకొని ఫ్యాన్లకు ఉరేసుకునో రకరకాల బలవన్ మరణానికి పాల్పడవద్దని మీ ఇళ్లకు ఎప్పటికీ నవజ్యోతి హ్యూమన్ రైట్స్ అండగా ఉంటుంది ఈ విషయమై ఎంత దూరమైనా వెళ్లడానికి సంసిద్ధంగా ఉన్నాం కావున దయచేసి ఎవరు కూడా బలవన్ మరణాలకు పాల్పడవద్దని తెలియజేస్తున్నాను.ఇందు విషయమై బొగ్గులైన్ మరియు ఇస్లాంపేట నిరుపేద ప్రజల స్థిర నివాసమైన తమ ఇళ్లను ఖాళీ చేయించాలని చూస్తున్న ఏపీ రెవెన్యు ప్రిన్సిపల్ సెక్రెటరీ, రైల్వే గుంటూర్ డివిజనల్ మేనేజర్, నంద్యాల జిల్లా కలెక్టర్, నంద్యాల ఆర్ అండ్ బి డి ఈ , నంద్యాల ఆర్డీవో నంద్యాల మున్సిపల్ కమిషనర్, నంద్యాల ఎమ్మార్వో నంద్యాల 3 టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్ఎస్ఓ పై తగిన చర్యలు తీసుకోనిమరియు వారి ఇల్లును వారికే రిజిస్టర్ చేయవలసినది గా ఆదేశాలు జారీ చేయగలరని కొరి ఆంధ్రప్రదేశ్ నంద్యాల జిల్లా నంద్యాల టౌన్ లోని బొగ్గు లైన్ మరియు ఇస్లాం పేట నిరుపేదలకు అండగా నిలిచిన నవజ్యోతి హ్యూమన్ రైట్స్ అధినేత %ఎ% ఛైర్మెన్ పల్ల. బాల మద్దిలేటి ఏ బాలు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ బోగ్గులైన్ మరియు ఇస్లాంపేట పేద ప్రజల ఇళ్లను ఖాళీ చేయించడానికి పోలీస్ అధికారులు రెవెన్యూ అధికారులు మున్సిపాలిటీ అధికారులు ఆర్ అండ్ బి అధికారులు రైల్వే అధికారులు మరియు కొందరు రాజకీయ నాయకులు తమపై పెట్టని కేసు లేదు చేయని అక్రమ అరెస్ట్ లేవు బెదిరింపులు లేవు అయినప్పటికీ ఎటువంటి కేసులకు భయపడకుండా ఎటువంటి అక్రమ అరెస్టులకు భయపడకుండా ఎటువంటి బెదిరింపులకు భయపడకుండా పేద ప్రజలకు ఇచ్చిన మాటను డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ పెట్టుకున్నా ఆశయాలను నిలబెట్టుకోవడానికి తమ ఊపిరి ఉన్నంతవరకు ఆర్నిశలు పోరాడుతామని అవసరమైతే ప్రాణ త్యాగానికైనా వెనకాడబోమని ఈ విషయమై తాము ఈరోజు భారతదేశ సెంట్రల్ రెవెన్యూ మినిస్టర్ కు ఫిర్యాదు చేసి బొగ్గులైన్ మరియు ఇస్లాంపేట నిరుపేద ప్రజల స్థిర నివాసమైన తమ ఇళ్లను తమకే రిజిస్టర్ చేసి మరియు ఇళ్లను కుల్చలంటున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరడమైందని కావున బొగ్గులేని మరియు ఇస్లాంపేట పేద ప్రజలు ఎటువంటి బలం మరణాలకు పాల్పడవద్దని బరోసా ఇచ్చినా నవాజ్యోతి హ్యూమన్ రైట్స్ అదినేత పళ్ల.బలమద్దిలేటి ఏ బాలు ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రసిడెంట్ దాసరి. పరమేష్, మరియు హెడ్ ఆఫీస్ క్లర్క్ వేల్పుల సామన్న వున్నారు

# భూమా ఆధ్వర్యంలో 11వ రోజుకు చేరుకున్న నిరసన దీక్షలు

## -11 రోజు దీక్షలో కూర్చున్న ఎస్సీ సామాజిక వర్గం నాయకులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల సెప్టెంబర్ 23:
మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా మాజీ ఎమ్మెల్యే నంద్యాల నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి భూమా బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో 11 వ రోజు దళిత సామాజిక వర్గం నాయకులు,కార్యకర్తలు రిలే నిరాహారదీక్ష లో పాల్గొన్నారు.
పట్టణంలో ని ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా సాగుతున్న రిలే నిరాహారదీక్షలు 11 వ రోజుకు చేసురుకున్నాయి,ఈరోజు దీక్షలల్లో దళిత సామాజిక వర్గం నాయకులు, కార్యకర్తలు, మహిళలు మరియు యువత పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.దీక్షను ప్రారంభించిన భూమా బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ ఈరోజు ధీక్షలో పాల్గొని సంగిభావం తెలియజేసిన దళిత నాయకులకి, కార్యకర్తలకి,ముఖ్యంగా మహిళలకి అందరికి కూడా ధన్యవాదాలు తెలియజేసారు.నిన్న రాష్ట్రం లో మనమంత అనుకున్నాము చంద్రబాబు నాయుడు బయటికి వస్తారు అని అందరూ ఆశభవంతో ఉన్నాము, కానీ జగన్ మోహన్ రెడ్డి వ్యవస్థలను అంత కూడా మేనేజ్ చేసి ఇంకా బాబు ని ఇబ్బంది పెట్టాలనే ఉదేశ్యంతో, కక్షపురితంగానే ఆయనని బయటికి రాకుండా చేసారని అందరూ భావిస్తున్నారు. అలాగే బాబు ను శనివారం కస్టడీకి ఇవ్వడం జరిగింది,ఎలాగైనా సరే ఆయనను మానసికంగా ఇబ్బంది పెట్టేసి, డౌన్ చేయాలనే అనే ఉదేశ్యం తోనే అన్ని కుట్రలు పన్నుతున్నారు,చంద్రబాబు ఎంత గట్టిగా వుంటారో,బయట అందరమూ ఆయనకి సపోర్ట్ గా నిలబడి ఉండడం తో పాటు ధైర్యంగా ఉండాలని,వారి కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఈ రాష్ట్రం లో ఈ వేదిక ద్వారా రిలే నిరాహార దీక్షలు చేస్తున్న ప్రతి ఒక్కరు కూడా వారి కుటుంబానికి అండగా ఉంటారని ఈ సందర్భంగా తెలియజేసారు.జగన్ మోహన్ రెడ్డి ఎన్ని కుట్రలు పన్నిన తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు లొంగుతారని భావించడం మూర్కత్వం మే అవుతుంది,ప్రతి ఒక్కరు కూడా ధైర్యంగా తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు చంద్రబాబు వెంటే ఉన్నామని ఇంతకీ పాదింతలు ప్రతి ఒక్కరం కష్టపడి చంద్రబాబు నాయుడుని సీఎం చేసుకుంటామని ఈ సభాముఖంగా తెలియజేసారు. మాజీ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ మాట్లాడుతూ స్కిల్ డెవలప్మెంట్లో ఎటువంటి కుంభకోణం జరగలేదని సాక్షాత్తు అప్పటి ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పివి రమేష్ చెప్పినా ప్రభుత్వం కావాలనే చంద్రబాబును ఇరకాటంలో పెట్టేందుకే తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా చంద్రబాబు అరెస్టులు నిరసిస్తూ ప్రజలు రోడ్లపైకి వచ్చారని, అప్పటి స్కిల్ డెవలప్ మెంట్ లో ఉపాధి పొందిన ఎందరో ఐటి ఉద్యోగులు నేడు హైదరాబాద్, బెంగుళూరు, విజయవాడలో ధర్నా చేస్తున్నారని, ఇది ప్రభుత్వానికి కనిపించడం లేదా అని ప్రశ్నించారు.రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి జిల్లెల శ్రీరాములు పాల్గొన్నారు.
11 వ రోజు ధీక్షలో కూర్చున్న ఎస్సీ సామాజిక వర్గం వారు





1వ వార్డ్ కౌన్సిలర్ పిచ్చికే నాగార్జున,రాష్ట్ర ఎస్సీ సెల్ అధిక ప్రతినిధి మద్దికేర కైలాష్,21 వార్డ్ కౌన్సిలర్ శ్రీదేవి,నంద్యాల ఏ స్ సి మహిళ కార్యదర్శి గుర్రం లక్ష్మీ,బ్యాంక్ తిమ్మయ్య,బాల తిమ్మయ్య, జయ ప్రకాష్, లెజెండ్ బాలు,సి ఎం రమణ,పి వి నగర్ మధు,గురు ప్రసాద్,25 వ వార్డు శేఖర్ మరియు నంద్యాల మండలం,గోస్పాడు మండలం చుట్టుపక్కల గ్రామాలనుంచి దళిత సామాజిక వర్గం వారు రిలే నిరాహార దీక్షలో పెద్దఎత్తున పాల్గొన్నారు.సాయంత్రం దీక్షలో కూర్చున్న వారికి నంద్యాల నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానంద రెడ్డి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు